# ఆపరేషన్ అరిజోనా



MVS PUBLICATIONS

మధుబాబు

# ఆపరేషన్ ఆరిజోనా

( షాడో స్పై థ్రిల్లర్ )

రచన:

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# ఆపరేషన్ ఆరిజోనా

“మైడియర్ స్టూడెంట్స్! ఫిలాసఫీ అనేది ఒక్కరోజులో తెలుసుకోదగిన సబ్జెక్టు కాదు. పుస్తకాలు చదివినంత మాత్రాన అర్థం అయ్యే విషయం అంతకన్నా కాదు. అను భవ పూర్వకంగా ఆ సబ్జెక్టుని అభ్యసించాలి”

ఒక్కక్షణం వుపన్యాసాన్ని ఆపి స్టూడెంట్స్ అందర్నీ పరీక్షగా చూశాడు షాడో. అందరూ తదేకంగా వింటున్నారు. మొదటి రోజు కాబట్టి ఎవరూ గోల చెయ్యటం లేదు. అయినా షాడోగుండెలు వేగంగా కొట్టుకుంటూనే ఉన్నాయి. అలవాటు లేని వృత్తి. అందులోని సాధక బాధకాలు తెలియదు.

చెమటపట్టిన అరిచేతుల్ని ఎవరూ చూడకుండా హేండ్ కర్చీఫ్ తో అద్దుకుని గొంతు సవరించుకున్నాడు.

“ప్రకృతిలో మానవుడికి అర్థంకాని అంశాలు చాలా ఉన్నాయి. అసాధ్యం అనుకున్న చంద్రమండలం ప్రయాణాన్ని

సుసాధ్యం చేయగలిగిన మనిషి యింకా చావు పుట్టుకల రహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నాడు. ఫిలాసఫీ చదువుకుంటే ఆ రహస్యం తెలుస్తుందని నేను అనను. కాని అనంతమైన యీ మహా సృష్టిలో ఒక పసిరిక పాముకు ఎంత విలువ వుందో, మనిషికి ఉన్న విలువ అంతకన్నా కొంచెం తక్కువేనని తెలియచేస్తుంది. మనలో పుట్టి పెరిగే అహం, గర్వం, మొదలైన గుణాలను తగ్గించి వివేకాన్ని కలిగిస్తుంది. అందువల్ల...."

అక్కడితో షాడో ఉపన్యాసం ఆగిపోయింది. వెనుక బెంచిలోంచి గంయ్ మన్న కుక్క అరుపు ఒకటి క్లాసు రూములో ప్రతిధ్వనించింది. ఒక పిల్లి కూత దాన్ని అనుసరించింది.

షాడో ముఖంనిండా స్వేద బిందువులు ఆవిర్భవించాయి. అనుకున్నదంతా అయింది. ఏదోలే అని ఒక గంట సేపు శ్రద్ధగా విన్నారు . విద్యార్థులు. ఆపైన వూరికే కూర్చోవటం వారికి చేతకాలేదు.

ముఖంలో ఎటువంటి భావాలను పొడచూపనీయకుండా గంభీరంగా వారందర్నీ పరికించాడు షాడో.

విద్యార్థిని, విద్యార్థులు కలిసే కూర్చున్నారు. ఆరిజోనా యూనివర్సిటీలో ఆడ, మగ అనే వ్యత్యాసం లేదు. అంతా ఒకటే.

ఆఖరి బెంచీలను చూసి, దృష్టిని ముందుకు మరలించాడు. షాడో, అంతవరకూ షాడో వుపన్యాసాన్ని అతి శ్రద్ధగా వింటున్న విద్యార్థిని, అతను తనవైపు చూడగానే చిన్నగా కన్నుగీటింది.

షాడో గొంతు ఎండిపోయి, గుటకపడటం, కష్టం అనిపించింది. చటుక్కున చూపు మరల్చుకున్నాడు.

అటువైపు మరో యిద్దరు విద్యార్థినిలు ఉన్నారు. ఒక విద్యార్థిని మత్తుగా చూస్తు పెదిమలను మునిపళ్ళతో నొక్కిపట్టి తలవూపింది. రెండవ విద్యార్థిని సవాల్ చేస్తున్నట్లు బద్దకంగా వళ్ళు విరుచుకుంది.

టైట్‌గా వున్న ఆమె బుష్ షర్ట్ లో నుంచి కళ్ళు చెదరకొట్టేటట్లు కనిపించాయి ఆమె వక్షోజాలు.

నిలబడటానికి ఓపిక లేక టేబిల్ చివర కూర్చుండిపోయాడు షాడో, వుపన్యాసం పూర్తిచేద్దామని అనుకున్నాడు. నోరు తెరిస్తే మాట బయటికి వస్తుందో లేదో అన్న అనుమానం కలిగింది.

బట్టీ పట్టుకొచ్చిన విషయాలు ఒక్కటీ జ్ఞాపకం రావటంలేదు.

ఇక అక్కడే ఉండటం ఏమంత మంచిది కాదని గ్రహించి లేచి నిలబడ్డాడు.

వెంటనే మరో రెండు కోడి కూతలు, పిల్లి అరుపులూ వినవచ్చాయి.

"నేను వెళ్ళను, యింకెవ్వరినైనా పంపించండి. స్టూడెంట్స్‌తో వేగటం నాకు చేతకాదు" అని ఎంత మొత్తుకున్నా వినిపించుకోకుండా పంపించిన కులకర్ణిగారిని, "షాడో నే కావాలి

ఈ పని చేయగలిగిన ఏజెంట్ అతనొక్కడే” అని నొక్కి చెప్పి భారత ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చిన అమెరికా ప్రభుత్వాన్ని వరసపెట్టి నిందించుకుంటూ టేబిల్ మీది నోట్ బుక్స్ ని అందుకున్నాడు షాడో.

మరుక్షణం "పోతున్నాడు... పారిపోతున్నాడు” అంటూ వినిపించిందొక కీచు గొంతు.

నవ్వులతో దద్దరిల్లిపోయింది క్లాస్ రూమ్.

ద్వారం దగ్గరికి వెళ్ళి చటుక్కున వెనుదిరిగాడు షాడో.

“మైడియర్ స్టూడెంట్స్! మీరు నన్ను క్షమించాలి. ఇది ఫిలాసఫీ క్లాసు అనుకొని వచ్చాను. పిల్లికూతల క్లాసు అనుకోలేదు. నేను వెళ్ళి ఆ ప్రొఫెసర్ని పంపిస్తాను. అంతవరకూ కొంచెం ఓపిక పట్టండి” అని వేగంగా అడుగులు వేస్తు అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

క్లాస్ రూమ్ లో నవ్వులు ఆగిపోయాయి. షాడో అన్న మాటలు వారందరి ముఖాలమీద నవ్వుల్ని తుడిచివేశాయి.

అతను వెళ్ళినవైపే ఆశ్చర్యంగా చూస్తూ అతి నిశ్శబ్దంగా ఉండిపోయారు వారందరూ.

* * *

తన కోసం ప్రకటించబడిన గదికి వెళుతున్న షాడో హృదయంలో అంతకు ముందురోజు జరిగిన సంఘటనలు మెదలసాగాయి.

బిందుతో కలిసి మహాబలిపురం వెళ్ళాలని ప్రోగ్రాం వేశాడు తను. ఏర్పాట్లు అన్నీ పూర్తి అయిపోయాయి. సూట్‌కేస్‌లను జాగ్వార్‌లో పెట్టిస్తున్నది బిందు.

తన మోటార్ సైకిల్‌కు అడ్డువచ్చిన వాహనాలన్నిటినీ బెదరకొడుతూ నూటయాభై కిలోమీటర్ల వేగంతో వచ్చి పడ్డాడు ముఖేష్.

అతను రావటానికి కారణం లేకపోలేదు. ఆఖరి నిమిషంలో కులకర్ణిగారు ఫోన్ చేసి అంతా గల్లంతు చేస్తారన్న భయంతో

టెలిఫోన్ డిస్కనెక్టు చేసి వుంచింది బిందు. ఆయన ఫోన్ చేయటానికి అవకాశాలు లేవు. అందుకే వచ్చాడు ముఖేష్.

కోపంతో పమిటిచెంగు విరిచి కడుతున్న బిందుకు సాష్టాంగ నమస్కారం చేసినంత పనిచేశాడు.

“అమ్మా... నా తప్పు ఎంతమాత్రము కాదు. పూట గడవక ఈ పాపిష్టి ఉద్యోగంలో చేరాను. పై అధికారి చెప్పినట్లు చేయక తప్పదు. వెళ్ళి రాజు ఎక్కడవున్నా పట్టుకురమ్మని బాస్ ఆజ్ఞ. దాన్ని అక్షరాలా ఆచరణలో పెట్టడం నాకర్తవ్యం.”

“కనిపించడం లేదని చెప్పు ఒక గంట ఆగి వెళ్ళు. ఈ లోపల మేం ఢిల్లీ సరిహద్దులు దాటిపోతాం!”

ఆముదం తాగినట్టు ముఖం పెట్టి షాడో వంక చూశాడు. ముఖేష్ “నన్నేం చేయమంటావ్ ముఖేష్? బిందుకు ఆరు నెలలనుంచి వాగ్దానం చేస్తున్నాను. మహాబలిపురం చూపిస్తానని ప్రతీసారి యిలాగే అవుతున్నది. ఈసారి వెళ్ళక తప్పదు.” నిస్సహాయంగా భుజాలు ఎగురవేస్తూ అన్నాడు షాడో.

నీరసంగా తలవూపి మోటార్ బైక్ ని వెనక్కు తిప్పాడు ముఖేష్ బిందు జాగ్వార్‌ని ముందుకు పోనిచ్చింది. రెండు వీధులు దాటి మూడవ వీధి దగ్గర టర్నింగ్ తీసుకోవటానికి స్లో చేసింది.

సరిగ్గా ఆ టర్నింగ్ దగ్గిరే ఆగివుంది కులకర్ణిగారి తెల్ల అంబాసిడర్. ఆయన డ్రైవర్ చంద్ర బిందు తనవంక చూడగానే తలవంచుకుని అతి సీరియస్‌గా బూటు లేసులను బిగించుకోవడం ప్రారంభించాడు.

డోర్ తెరుచుకుని క్రిందికి దిగాడు కులకర్ణి. “బిందూ, పదిరోజుల తర్వాత నేను స్వయంగా వచ్చి మీ యిద్దరినీ మహాబలిపురం పంపిస్తాను. ఈ ఒక్కసారికి వదిలిపెట్టు. అవతల అమెరికన్ ప్రభుత్వాధికారులు మాకోసం ఎదురుచూస్తున్నారు” అంటూ షాడో వంక చూశారు. బుద్ధిమంతుడిలా అంబాసిడర్‌లో కూర్చున్నాడు షాడో.

కులకర్ణిగారు ఎక్కగానే ముందుకు కదిలింది అంబాసిడర్. అమెరికన్ ఎంబసీలో వారికోసం ఎదురుచూస్తున్నారు. అమెరికన్ ప్రభుత్వాధికారులు.

"మిస్టర్ షాడో! అమెరికన్ విద్యార్థి లోకం రోజురోజుకూ అధఃపాతాళానికి దిగజారిపోతున్నవన్న వార్తలు అసత్యాలు కావు. ఆ ఓపియమ్, యల్. యస్. డి., హెరాయిన్ మొదలైన మత్తుమందులు తీసుకోవటం, వాటి ప్రభావానికి లోబడి వారు రాక్షస కృత్యాలు చెయ్యటం అతి సాధారణ విషయం అయిపోయింది. సైనిక శక్తులను చూపించి అణుబాంబులను నిర్మించి అమెరికాను బెదరకొట్టడం, అసాధ్యం అని గ్రహించిన శత్రు దేశాలు....చివరికి యీ మార్గాన్ని అనుసరించాయి. ప్రభుత్వాధికారులు తెలియని మార్గాల ద్వారా యీ మత్తు మందులు అమెరికాలో ప్రవేశిస్తున్నాయి. సుశిక్షితులైన కొందరు దుర్మార్గులు వాటిని విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ వ్యాపారాన్ని అరికట్టాలి. ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని నాశనం చేసి మా విద్యార్థి లోకాన్ని రక్షించాలి."

వెయిటర్ అందించిన విస్కీ గ్లాసును చేతుల్లో తిప్పుతూ శ్రద్ధగా వారి మాటల్ని విన్నాడు షాడో. కులకర్ణిగారు ఏమీ మాట్లాడలేదు . షాడో ప్రక్కన కూర్చుని అతని లాగానే నిశ్శబ్దంగా ఆ మాటలను తిలకిస్తున్నారు.

"మిస్టర్ షాడో! ఇండియన్. సి.ఐ.బి. నీకు కిల్‌మాస్టర్ టైటిల్ ఇచ్చి అవసరం అనుకుంటే నేరస్థులను హత మార్చి పోలీసులకు శ్రమ తగ్గించే కిల్లింగ్ లైసెన్స్ గ్రాంట్ చేసిందని మాకు తెలుసు. మీ సీక్రెట్ బ్రాంచి సూచనలను అనుసరించి నడుస్తున్న ప్రపంచ నేర పరిశోధనా సంస్థ "ఇంటర్ పోల్" నీ కిల్‌మాస్టర్ బిరుదును రికగ్నైజ్ చేసిందని కూడా తెలుసు. రష్యా ప్రభుత్వం వారి నౌకా దళానికి నిన్ను గౌరవ అధికారిగా నియమించి రియల్ ఎడ్మిరల్ రాంక్ ఇచ్చిందన్న వార్తలు మాకు అందాయి. ఈ విషయాలన్నిటినీ కలిపి చూసుకొని యీ పని చెయ్యగలవాడివి నువ్వు ఒక్కడివేనని అభిప్రాయపడ్డారు. మా ప్రభుత్వాధినేతలు."

"మిస్టర్ షాడో! భారత ప్రభుత్వం మా అభిప్రాయాలను మన్నించి గౌరవించింది. నీకు ఈ విషయంలో సర్వాధికారాలు

యివ్వబడ్డాయి. నువ్వు ఏం చేసినా ఎలా పనిచేసినా మాకు సమ్మతమే. మా యువతరం పూర్తిగా బలహీనపరచబడకముందే యీమత్తుమందుల రవాణాను అరికట్టి ఆ వ్యక్తులను హతమార్చాలి!" సూటిగా వున్న విషయాలను బయటపెట్టేశారు. అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు.

ఒక ప్రతినిధి నాలుగంగుళాల మందం వున్న ఫోల్డర్ ని షాడో ముందు పెట్టాడు. అందులో గత రెండు సంవత్సరాలనుంచి అమెరికా విద్యార్థులు ఎంత హీన స్థితికి దిగజారిపోయారో తెలిపే కటింగ్‌లు వున్నాయి. యాక్సిడెంట్‌లు, మానభంగాలు, కొట్లాటలు, సమ్మెలు, సత్యాగ్రహాలు, . . . ఒక్కటి కాదు, అమెరికా దేశం అట్టుడికిపోతున్నది వారి దారుణ చర్యలతో.

మత్తుమందు తీసుకోవటం వల్ల ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిలో దానవుల మాదిరి ప్రవర్తిస్తున్నారు అమెరికన్ విద్యార్థులు.

“మిస్టర్ షాడో! ఈ గొడవల్లో ఎక్కువ శాతం అరిజోనా రాష్ట్రంలో జరిగాయి. మత్తుమందు తీసుకునే విద్యార్థులు ఎక్కువ శాతం అక్కడే వున్నారు. కాబట్టి ఈ మందుల రవాణా ముఖ్య స్థావరం అక్కడే వుంటుందని మా అంచనా. ఆరిజోనా యూనివర్సిటీలో ఫిలాసఫీ ఒక సబ్జెక్టుగా నిర్ణయింపబడింది. ఆ ప్రొఫెసర్‌గా నువ్వు అక్కడికి అక్కడికి వెళ్ళి విద్యార్థులతో పరిచయం చేసుకొని, వారి ద్వారా లభించిన ఆచూకీలతో యీ కార్యాన్ని నిర్వర్తించాలి!”

జరిగిన విషయాలన్నీ షాడో మనస్సులో సినిమా రీళ్ళవలె గిర్రున తిరిగాయి.

ప్రొఫెసర్ పేరుతో ఆరిజోనా యూనివర్సిటీకి రావటం బాగానే వుంది. కాని విద్యార్థులను పరిచయం చేసుకోవటం అంతకంటే వెయ్యి తాచుపాములను మచ్చిక చేసుకోవటం తేలిక.

దీర్ఘంగా నిట్టూర్చి టేబిల్ మీద వున్న టెలిఫోన్ అందుకున్నాడు. ఒక నెంబర్ ని డయల్ చేయగానే "హల్లో" అని వినవచ్చింది సమాధానం.

"మిస్...ఈ రాత్రికి నేను షికారుకు వెళుతున్నాను. కొంచెం కాపలా ఏర్పాట్లు చేస్తారా!" మాట్లాడిన యువతికంఠాన్ని బట్టి ఆమె రూపాన్ని ఊహించటానికి ప్రయత్నిస్తూ అడిగాడు షాడో.

"టైమింగ్స్ చెప్పగలరా? "

"రాత్రి పన్నెండు నుంచి మూడు గంటల మధ్యలో..."

"ఒకే సర్, విష్ యూ బెస్టాఫ్ లక్."

"థాంక్స్" అంటూ రిసీవర్ ని పెట్టేసి లేచాడు. షాడో హృదయంలో ఆ రాత్రికి చేయవలసిన పనిని గురించిన ఆలోచనలే సుడులు తిరుగుతున్నాయి.

# 2

ఆరిజోనాలో ఒక ముఖ్యమైన పట్టణం ఫోర్ట్‌వర్త్. ఆరిజోనా యూనివర్సిటీ పట్టణానికి రెండు మైళ్ళు దూరంలో వుంది.

యూనివర్సిటీ కాలనీ నుంచి కాలినడకన పట్టణంలోకి వెళ్ళాడు షాడో. రాత్రి పదిగంటల సమయం, పట్టణంలో కొంత భాగం నిద్రకు వుపక్రమించింది. హోటళ్ళు, లిక్కర్ షాపులు మాత్రం తెరచివున్నాయి.

“మాక్మిలన్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్” ఆఫీసుకు నాలుగు భవంతులు యివతలగా వున్న బార్ లో కూర్చుని బీర్ సిప్ చేయసాగాడు షాడో.

బార్ లోని గోడగడియారం పన్నెండు గంటలు కొట్టింది. మెల్లగా లేచి యివతలకి వచ్చాడు.

మాక్మిలాన్ ఆఫీసు చాలా పెద్ద భవనంలో వుంది. భవనం చుట్టూ ఏడు అడుగులు ఎత్తున్న ప్రహరీ గోడ వున్నది.

గోడ చాటున నిలబడి సిగిరెట్ వెలిగించుకున్నాడు. బార్ దగ్గిర మాత్రమే జనం తిరుగాడుతున్నారు. అతను నిలబడిన చోటుకి ఎవరూ రావటం లేదు. సిగిరెట్ బూటు కాలిక్రింద నలిపి గోడను ను తడిమి చూశాడు. నున్నగా వుంది. పట్టుదొరకదు. ఆవరణకు వున్న గేటు దగ్గర యిద్దరు వాచ్‌మెన్ లు వున్నారు. ఒకడు నిద్రపోయినా మరొకడు మేల్కొని వుంటాడు.

గోడకు పాతిక అడుగుల దూరం జరిగాడు. షాడో ఊపిరి బిగించి వేగంగా పది అడుగులు వేసి గాలిలోకి ఎగిరాడు.

సి.ఐ.బి. రికార్డులలో షాడో ఆరుఅడుగుల ఎనిమిదిన్నర అంగుళాలు మాత్రమే. హైజంప్ చేయగలడని వున్నది. మాక్మిలాన్ ఆఫీసు గోడ ఎత్తు ఏడు అడుగులు.

గోడ మీదనుంచి అవతల పడాలని అనుకోలేదు షాడో. గోడ పైభాగాన్ని సమీపించగానే చేతులు జాచి పట్టు చిక్కించుకొని దానిమీద బోర్లపడ్డా ఆ తరువాత అంతా తేలిక. కాళ్ళు అవతలకి జార్చి చల్లగా ఆవరణలో వున్న గార్డెన్ లోనికి జారాడు.

మాక్మిలాన్ ఆఫీసు గదులన్నీ చీకటితో నిండివున్నాయి.

పోర్టికోలో మాత్రం పెద్ద ఫ్లడ్ లైటు ఒకటి వెలుగుతున్నది.

దాని కాంతిలోకి అడుగుపెట్టకుండా భవనపు ప్రక్కలకు దారితీసాడు షాడో. నేలమీద నుండి నాలుగు అడుగుల ఎత్తులో వున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలు, అన్నీ అద్దాలతో బిగించి వున్నాయి. యినుప వూచలు కాదు.

మూడవ కిటికీ తలుపులు దగ్గరకువేసి వుండటం షాడో కనుల పడింది. మెల్లగా ఆసందులోంచి భవనంలోనికి ప్రవేశించాడు. పెన్‌టార్చ్ వెలుగులో గదులన్నిటినీ వరుసగా పరిశోధించటం ప్రారంభించాడు.

"రాజూ! మాక్మిలాన్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ విదేశ పెట్టుబడులతో నడుస్తున్న సంస్థ. అందులోని షేర్ హోల్డర్స్ చాలామంది నీగ్రోలు. ఈ మత్తుమందుల రవాణా అక్కడినుంచే జరుగుతున్నదని అమెరికన్ ఎఫ్.బి.ఐ వాళ్ళు అనుమాన

పడుతున్నారు. కాని ఆధారాలు లేవు. ఆకంపెనీ మీద నువ్వోక కన్నువేసి వుంచాలి."

అమెరికన్ ఎంబసీ నుంచి తిరిగివస్తున్న సమయంలో కులకర్ణిగారు చేసిన హెచ్చరికలు షాడో మనస్సులో మార్మోగాయి.

అందుకే అక్కడికి వచ్చాడు. ఫర్నీచర్ తప్ప అనుమానింప దగ్గదేమీ కనిపించడంలేదు.

రెండు గంటలు కొట్టేవరకూ భవనాన్నంతా కూలంకషంగా పరిశోధించి వదిలాడు. నథింగ్ యీజ్ దేర్.

మూడవ అంతస్థుకూడా చూసి ఇక వెళ్ళిపోవటం మంచిది అనుకుంటుండగా ఎందుకో అనుమానం వచ్చింది.

వెలిగించిన సిగరెట్‌ని ఆర్పి అవతలకు విసిరాడు. కిటికీలు తెరచి సిగరెట్ పొగ బయటికి పోయేటందుకు సీలింగ్ ఫాన్ వేశాడు. రెండు నిముషాల్లో గది క్లియర్ అయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=229